# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

గురువారం | 01 మే , 2025 | పేజీలు : 06





ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలి : కలెక్టర్

# రైతులకు ఉచిత న్యాయ సహాయం

## కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్(మేళ్ళచెర్వు):** బడుగు,బలహీనవర్గాలకు చెందిన రైతులకు ఉచితంగా న్యాయ సహాయం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. బుధవారం హుజూర్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని మేళ్ళచెర్వు మండల కేంద్రంలో శ్రీ కస్తూరి వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన భూ భారతి2025 చట్టంపై అవగాహన కార్యక్రమాన్ని జిల్లా అదనపు కలెక్టర్ పి. రాంబాబుతో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధరణిలోని లోపాలను గుర్తించి ఎలా పరిష్కారం చేయాలో కమిటీ ద్వారా ప్రజలు,మేధావులు,నిపుణులు ద్వారా అభిప్రాయాలు సేకరించి ముసాయిదాను పబ్లిక్ డోమైన్‌లో పెట్టి ప్రజల నుండి అభిప్రాయాలు,సూచనలు సేకరించి భూ భారతి 2025 చట్టంను రూపొందించి డాక్టర్.బి.ఆర్ అంబేద్కర్ జయంతి నాడు ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించి,నాలుగు మండలాలలో పైలెట్ ప్రాజెక్ట్‌గా చేపట్టడం జరిగిందని తెలియజేశారు. తదపరి జిల్లా కి ఒక్కో మండలం చొప్పున అమలు చేసి ఇంకా ఏమైనా సమస్యలు పరిష్కరించలేనివి ఉన్నయో గుర్తించి భూ భారతి పోర్టల్‌లో తగు మార్పులు చేసి తర్వాత జూన్ రెండు నుండి రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామంలో అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజూర్‌నగర్ ఆర్‌డీఓ శ్రీనివాసులు,మండల స్పెషల్ అధికారి పద్మ,ఎంపిడిఒ ఖాజాఅజహర్,మార్కెట్ కమిటీ చైర్మన్ రాధిక అరుణ్‌కుమార్ ధేశ్‌ముఖ్,పిఎసిఎస్ చైర్మన్‌లు శంభిరెడ్డి,రవీందర్ రెడ్డి,కోటిరెడ్డి,దేవాలయ కమిటీ చైర్మన్ శంభిరెడ్డి పాల్గొన్నారు.

**ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు**

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్:** ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటానని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు కలిగించిన వారిపై చర్యలు తీసుకోవడంలో ఉపేక్షించేది లేదన్నారు. ప్రతి ఉద్యోగి ప్రభుత్వ నిబంధనలకు లోబడి పని చేయాలన్నారు. ఆత్మకూర్(ఎస్) మండలం నెమ్మికల్‌లోని వివాదాస్పద భూమి పట్టా విషయమై విచారణ అధికారిగా జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబును నియమించినట్లు తెలిపారు. వివాదాస్పద భూమి పట్టా విషయం, మండల తహసీల్దార్ కార్యాలయంలో ఉద్యోగుల పనితీరుపై విచారణ నిర్వహించి పూర్తి నివేదికను తక్షణమే అందించాలని ఆదేశించారు.

# జన గణనతో పాటు కులగణన చేయడం స్వాగతిస్తున్నాం

## ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట :** జన గణనతో పాటు కులగణన చేయడం స్వాగతిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. జనగణనతో పాటు కులగణన చేస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటిచడం కాంగ్రెస్ పార్టీ, తెలంగాణ ప్రభుత్వం తరపున స్వాగతిస్తున్నామన్నారు. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రంలో కులగణన చేయలేదని అనటం ఆశ్చర్యంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం కులగణన చేసిన తర్వాత దేశంలో రోల్ మోడల్ అయిందన్నారు. రాహుల్ గాంధీ భారత్ జోడో పాదయాత్ర చేస్తున్న సమయంలో వివిధ రాష్ట్రాల్లో వివిధ కులాల వ్యవస్థ చూసి దామాషా ప్రకారం మేమెంతో మాకు అంతా అనే గుర్తించడం కోసం మేనిఫెస్టోలో పెట్టిన ప్రకారం కులగణన చేయడం జరిగిందన్నారు. కులగణన చేయడమే కాకుండా దానికి చట్టభద్రత చేసి కేంద్రనికి పంపటం జరిగిదన్నారు. 2018 సంవత్సరంలో జనగణనతో పాటు ఓబీసీ కులగణనను చేస్తా అని చెప్పి రాజనాథ్ సింగ్ మాట తప్పరని అన్నారు. రాహుల్ గాంధీ ఆలోచన మేరకు భారత దేశం మొత్తంలో జనగణనతో పాటు కులగణన చేయాలని కోరారు.

# టెన్త్ విద్యార్థులకు జిల్లా కలెక్టర్ శుభాకాంక్షలు

**ప్రజాపక్షం/యాదాద్రి :** జిల్లాలో పదవ తరగతి పరీక్షలు పాసైన ప్రతి విద్యార్థికి కలెక్టర్ ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా నారాయణపూర్ మండలంలోని కంకణాల గూడెం( షెరిగూడం) కలెక్టర్ దత్తత తీసుకున్న విషయం విదితమే. సదరు విద్యార్థి 10వ తరగతిలో 73 శాతం మార్కులతో ప్రధమ స్థానంలో ఉత్తీర్ణత సాధించడంతో కలెక్టర్ భరత్ చంద్ర చారికి ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఫోన్ ద్వారా భరత్ చంద్ర చారితో మాట్లాడారు. అన్న మాట నిలబెట్టుకున్నావని, మీ ఇంటికి వస్తా, వచ్చి నీకు సన్మానం చేస్తా అన్నారు. పదవ తరగతి అనేది విద్యార్థికి మైలు రాయి లాంటిది అనేది భారత్ చంద్ర చారి నిరూపించారన్నారు. ఈ విజయ సాధనలో పాలుపంచుకున్న భరత్ చంద్ర తల్లి విజయలక్ష్మి కి కూడా కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భరత్ చంద్ర చారి స్పందిస్తూ నన్ను కష్టపడి చదివేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్న మా అమ్మకి, గురువులకు, ప్రత్యేకంగా జిల్లా కలెక్టర్‌కి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను అని అన్నారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్‌లో ఇంచార్జ్ జిల్లా విద్యా శాఖ అధికారి ప్రశాంత్ రెడ్డిని 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించినందుకు సన్మానించి అభినందనలు తెలిపారు. జిల్లాలో మొత్తం 8,622 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు వ్రాయగా 8,432 మంది ఉత్తీర్ణత సాధించి 97.80 శాతం నమోదయ్యారన్నారు. గత సంవత్సరం 10వ తరగతి ఫలితాల సాధనలో జిల్లా 25వ స్థానంలో ఉండగా ఈ ఏడాది రాష్ట్రంలో 7వ స్థానంలో నిలిచామని, జిల్లాకే గర్వకారణంగా ఉందని కలెక్టర్ తెలిపారు. ఇదే స్ఫూర్తితో మరింత పట్టుదలతో విద్యార్థులందరు కష్టపడి చదివి జిల్లాను రాష్ట్రంలో ప్రధమ స్థానంలో నిలపాలని కోరారు.



# పది ఫలితాల్లో నల్లగొండ జిల్లా 11వ స్థానం

## జిల్లాలో 96.88 ఉత్తీర్ణత సాధించినవిద్యార్థులు

**ప్రజాపక్షం/నల్లగొండ:** పదవ తరగతి ఫలితాల్లో నల్లగొండ జిల్లా ఈసారి 96.88 ఉత్తీర్ణతతో రాష్ట్రంలో 11 స్థానం నిలిచింది. జిల్లా వ్యాప్తంగా 18,636 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 18,054 మంది ఉత్తీర్ణత సాధించారు.అందులో ఎయిడెడ్ పాఠశాలకు చెందిన 314 మంది,ఆశ్రమం పాఠశాల చెందిన 78 మంది,బీసీ వెల్ఫేర్ సంబంధించిన1007, ప్రభుత్వ పాఠశాల చెందిన 590 మంది, కేజీబీవీకి చెందిన 1334 మంది ప్రైవేట్ పాఠశాలలకు చెందిన 6699 మంది,జిల్లా ప్రజాప్రజా పరిషత్ చెందిన 5365 మంది ఉత్తీర్ణత సాధించారు. జిల్లావ్యాప్తంగా బాలురు 9686, మందికి 9241 పాస్ కాగా 96. 40 శాతం ఉత్తీర్ణత సాధించారు.బాలికలు 9050మందికి 8813 పాస్ కాగా 97.30 శాతం ఉత్తీర్ణత సాధించారు.

# రేపే మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పోచంపల్లి పర్యటన



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథులతో నిర్వహించే ఇక్కత్ పరిశ్రమ చేనేత అవగాహన సదస్సులో నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు తడక వెంకటేశ్వర్లు మరోసారి స్పష్టం చేశారు. పద్మశాలి సభా వేదిక వద్ద జరుగనున్న సదస్సు ఈ నేపథ్యంలో బుధవారం ఆయన పోచంపల్లి హ్యాండ్లూమ్ సహకార సంఘంలో మంత్రులకు నివేదించే అంశాల విషయమై ముందస్తు ప్రణాళిక సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చిన సంక్షేమ పథకాలకు గాను ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలుపటం చేనేత, పోచంపల్లి మండలం సమూల అభివృద్ధి మరింత పదయించటం కోసం చేనేత అవగాహన సదస్సు ముఖ్య ఉద్దేశమని తెలిపారు. మండల వ్యాప్తంగా ఇంకా చేయవలసిన అభివృద్ధిని కావలసిన నిధులను అన్ని రంగాల వారికి కావలసిన మౌలిక సదుపాయాల సమకూర్చుకునేందుకు ముఖ్య అతిథులకు నివేదిక సమర్పించి సమస్యల పరిష్కారం కోసం కృషి చేసేందుకే సదస్సు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా తమ తమ దృష్టిలో ఉన్న సమస్యలను తమ ముందు ఉంచి వాటి పరిష్కారాలకై మంత్రులను కోరనున్నట్లు అందరి మద్దతు ఉండాలని సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. సమిష్టిగా ఐక్యంగా అన్ని వర్గాల ప్రజలు ఈ సదస్సులో పాల్గొని విజయవంతం చేసి ప్రభుత్వానికి ఒక మంచి సందేశం ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు భారత లవకుశ, అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్, మార్కండేశ్వర స్వామి దేవాలయం అధ్యక్షులు సీత సత్యనారాయణ, పోచంపల్లి పద్మశాలి చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు అంకం పాండు, మాజీ కౌన్సిలర్ భోగ విష్ణు, మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మెరుగు శశికళ తదితరులు పాల్గొన్నారు.

## మే డే జయప్రదం చేయండి

**ప్రజాపక్షం/చండూరు:** కార్మిక త్యాగదనుల రక్తంతో తడిసి ఎగిరిన మేడే ఉద్యమ స్పూర్తితో కార్మిక వ్యతిరేక విధానాలపై కార్మిక వర్గం ప్రతిఘనటకు సిద్ధం కావాలని ఏఐటియూసి జిల్లా ఉపాధ్యక్షుడు దోటి వెంకన్న అన్నారు. బుధవారం ఆయన చండూరులో మాట్లాడుతూ ఏఐటియూసి ఆధ్వర్యంలో నిర్వహించనున్న 139వ ప్రపంచ కార్మిక దినోత్సవ వేడుకల్లో కార్మిక లోకం పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## ఆర్థికసాయం అందజేత



**ప్రజాపక్షం/మునగాల:** కోదాడ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన నారగాని రాంబాబు కుటుంబానికి టిజిగౌడ్స్ యూనిఫామ్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 57వేల రూపాయల ఆర్థికసాయం అందజేశారు. అనంతరం రాంబాబు చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. టిజిగౌడ్స్ యూనిఫామ్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గౌడ ఉద్యోగ కుటుంబాలకు ఆర్థికసాయం, సహాయ సహకారాలు అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వల్లపుదాసు శ్రీనివాసగౌడ్, మండవ అంజయ్యగౌడ్, కారింగుల నాగయ్యగౌడ్, నారగాని కృష్ణగౌడ్, గుణగంటి సుధాకర్‌గౌడ్, గుడుగుంట్ల రామకృష్ణ, నారగాని అంజి, కటుంబ సభ్యులు నారగాని పరుశురాం, సామాజిక కార్యకర్త గంధం సైదులు పాల్గొన్నారు.

## పిచ్చయ్య మృతి బాధాకరం



**ప్రజాపక్షం/కోదాడ:** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిల్లుట్ల శ్రీనివాస్ తండ్రి పిల్లుట్ల పిచ్చయ్య మృతి చాల బాధకరమని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్, సిపిఐ జిల్లా అధ్యక్షులు బెజవాడ వెంకటేశ్వర్లు, టిపిసిసి డెలిగెట్ నాయకులు చింతకుంట్ల లక్ష్మి నారాయణరెడ్డి లు అన్నారు. బుధవారం ఆయన మృతదేహనికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం పిల్లుట్ల శ్రీనివాస్‌ను పరమార్శించి సంతాపం వ్యక్తం చేశారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో సిపిఎం నాయకులు ఎం.ముత్యాలు, పలు పార్టీల నాయకులు, సానుభూతి పరులు పాల్గొన్నారు.

## అక్షయ తృతీయ సందడి...

**ప్రజాపక్షం/కోదాడ:** అక్షియ తృతీయ సందర్భంగా బంగారం కొనుగోలు దారులతో బంగారం షాపు ఓరుగంటి వెంకటనారాయణ ధనలక్ష్మి అండ్ సన్స్ జూయలరీస్ అండ్ డైమాండ్స్ షో రూమ్‌లో ఎంత బంగారం కొంటే అంత వెండి ఫ్రీ అంటూ ప్రత్యేకమైన ఆఫర్ పెట్టడంతో మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి బంగారాన్ని కొనుగోలు చేశారు.



# కొలువుదీరిన న్యాయవాద కార్యవర్గం



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** ఇటీవల జరిగిన బార్ అసోసియోషన్ ఎన్నికల్లో విజయం సాధించిన బార్ అసోసియోషన్ నూతన కార్యవర్గం కొలువుదీరింది. తొలుత ప్రొటెం స్పీకర్‌గా సీనియర్ న్యాయవాది కాల్వ శ్రీనివాసరావును ఎన్నుకొనగా ఆయన నూతన కార్యవర్గం చేత ప్రమాణ స్వీకారం చేయించారు. అధ్యక్షులుగా సాముల రాంరెడ్డి,ఉపాధ్యక్షులుగా జక్కుల నాగేశ్వరరావు,ప్రధానకార్యదర్శిగా చనగాని యాదగిరి,సంయుక్త కార్యదర్శిగా కొట్టు సురేష్, గ్రంథాలయ కార్యదర్శిగా చిత్రం విశ్వనాథం,కోశాధికారిగా ఉప్పల గోపాలకృష్ణమూర్తి,కార్యవర్గ సభ్యులుగా ధూళిపాళ శ్రీనివాసరావు,కమతం నాగార్జున, షేక్ సైదాహుస్సేన్,గొట్టె ప్రశాంత్,చిట్టిపోతుల రమేష్‌లతో ప్రొటెం స్పీకర్ కాల్వ శ్రీనివాసరావు ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం నూతన కార్యవర్గం సమావేశమై అదనంగా రామినేని వెంకటేష్,బానోతు శంకర్ నాయక్‌లను కార్యవర్గ సభ్యులుగా,కాల్వ శ్రీనివాసరావును అధికార ప్రతినిధిగా,కోలా రమాదేవిని మహిళా ప్రతినిధిగా కార్యవర్గంలోకి తీసుకుంటూ ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ కార్యక్రమంలో ఏ.జీ.పీలు,ఏ.పీ.పీలు,పలువురు సీనియర్,జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# పోలీస్ శాఖలో సురేంద్రబాబు సేవలు అభినందనీయం




**ప్రజాపక్షం/సూర్యాపేట:** గత 36 సంవత్సరాలుగా పోలీస్ శాఖలో వివిధ హోదాలో ఎఎస్ఐ సురేంద్రబాబు అందించిన సేవలు అభినందనీయమని జిల్లా ఎస్‌పి కె నరసింహ అన్నారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఉద్యోగ విరమణ పొందిన ఎఎస్ఐ సురేంద్రబాబు దంపతులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్లిష్టమైన పోలీస్ ఉద్యోగ విధుల నిర్వహణలో కుటుంబ సభ్యుల సహకారం ఎంతో విలువైనదన్నారు. తన పెద్ద కొడుకును ఐఆర్ఎస్ అధికారిగా, చిన్న కొడుకును గ్రూప్ 1 అధికారిగా చేశారని చెప్పారు. పిల్లలు తమ తల్లిదండ్రుల కలలను సాకారం చేసేలా చదువుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్‌పి నాగేశ్వర్ రావు, డిఎస్‌పి పార్థసారధి, ఎఆర్ డిఎస్‌పి నరసింహ చారి, ఎఓ మంజు భార్గవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ నాగభూషణరావు, డిసిఆర్‌బి ఇన్‌స్పెక్టర్ హరిబాబు, పోలీస్ సంక్షేమ సంఘం అధ్యక్షులు రామచందర్ గౌడ్, విశ్రాంత పోలీస్ అధికారుల సంఘం నాయకులు కృష్ణారెడ్డి, రంగారెడ్డి పాల్గొన్నారు.

# మండవ శాంతిబాబు మృతి సిపిఎంకి తీరనిలోటు




**ప్రజాపక్షం/మునగాల:** కలకోవ సిపిఎం పార్టీ గ్రామశాఖ కార్యదర్శి మండవ శాంతిబాబు మృతి సిపిఎం పార్టీకి తీరనిలోటు అని, ప్రతి ఒక్కరు శాంతిబాబు ఆశయ సాధనకు ఉద్యమించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని కలకోవ గ్రామంలో శాంతిబాబు సంతాప సభలో ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. తన తండ్రి వారసత్వాన్ని పునికి పుచ్చుకుని ఎర్రజెండా పక్షాన ప్రజా సమస్యలపైన వాటి పరిష్కారం కోసం పేదల పక్షపాతిగా నిరంతరం కృషి చేసేవాడని సిపిఎం గ్రామశాఖ కార్యదర్శిగా పనిచేస్తూ చిన్న వయసులోనే ప్రజామన్ననలు పొందిన వ్యక్తి శాంతిబాబు అని కొనియాడారు. ఈ సందర్భంగా శాంతిబాబుకు విప్లవ జోహార్లు అర్పిస్తూ వారి కుటుంబానికి ప్రగాడ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు జూలకంటి విజయలక్ష్మి, బుర్రి శ్రీరాములు, షేక్ సైదా, బచ్చలకూర స్వరాజ్యం, బెల్లంకొండ సత్యనారాయణ, వెంకటాద్రి, వెంకట కోటమ్మ, స్టాలిన్‌రెడ్డి, కృష్ణారెడ్డి, అనంతుల గురువయ్య, కోటిలింగం, వెంకన్న పాల్గొన్నారు.

# కోదాడ బాలుర ఉన్నత పాఠశాలకు మార్కుల పంట

### జిల్లా టాపర్‌గా తాళ్లూరి రేఖశ్రీ

**ప్రజాపక్షం/కోదాడ:** పది ఫలితాల్లో కోదాడ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు మార్కుల ప్రభంజనం సృష్టించారు. పాఠశాలకు చెందిన తాళ్లూరి రేఖశ్రీ 571 మార్కులతో సూర్యాపేట జిల్లా స్థాయిలో టాపర్‌గా నిలిచి పాఠశాలకు వన్నె తెచ్చింది. పాఠశాల నుండి ఆరుగురు విద్యార్థులు 500పైగా మార్కులు సాధించడం గమనర్హం. పాఠశాల నుండి కంపల్లి నరేందర్ 549, షేక్ నహీదా 517, భరత్‌నాయక్ 510, ప్రభుచరణ్ 506, వైష్ణవి 506 మార్కులు సాధించారు. పాఠశాలలో మొత్తం 99 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 89 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు కోదాడ ఎంఇవో షేక్ సలీంషరిఫ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల ఉపాధ్యాయుల అధికారుల ప్రజాప్రతినిధుల సహకారంతో జిల్లా టాపర్‌గా ఘనత సాధించామన్నారు. ప్రభుత్వం కల్పించే సంక్షేమ పథకాలు ఆంగ్ల మాద్యమంలో ఉచిత నాణ్యమైన విద్య, పిఎం శ్రీ పథకంలో పాఠశాల ఎంపికై విద్యాభివృద్ధిలో అగ్రస్థానంలో నిలుస్తూ నేడు 10 ఫలితాల్లో జిల్లా స్థాయిలో అగ్రస్థానంలో నిలవడం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విజేతలను ఉపాధ్యాయులు అభినందించారు.



## నిరుపేదలకు వరం సిఎంఆర్‌ఎఫ్

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక స్తోమత లేని నిరుపేదలందరికీ సి.ఎమ్.ఆర్.ఎఫ్ ఒక గొప్ప వరమని 14వ వార్డు ఇంచార్జ్ కోలపూడి యోహన్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్యులు నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లిఖార్జున్ ఆదేశాలతో హుజూర్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 14 వవార్డుకు చెందిన నెమ్మోజు లక్ష్మాచారికి సి.ఎమ్.ఆర్.ఎఫ్ నుండి మంజూరైన రూ. 60 వేల రూపాయల చెక్కును బుధవారం కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు,14 వవార్డు ఇన్‌చార్జ్ కోలపూడి యోహాన్ చేతులు మీదుగా బాధితుడు లక్ష్మాచారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దారపు రామకృష్ణ,దుగ్గి సైదులు,మామిడి అశోక్,కోలపూడి కాంతయ్య, బండి నాగేశ్వరరావు,తుపాకుల శ్రీను,మువ్వ బాబు,గొర్రె నరసింహా,రామకృష్ణారెడ్డి,కోలపూడి ప్రవీణ్,కుడితొట్టి నిఖిల్,కోలపూడి విక్రమ్,నాగరాజు,అనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన వైద్యసేవలందించాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట:** నాణ్యమైన వైద్యసేవలందించి ప్రజల నమ్మకాన్ని పొందాలని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, తెలంగాణ వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు, సూర్యాపేట డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ లు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎంజీ రోడ్డులో తెలంగాణ తల్లి విగ్రహం సమీపంలో అమర్‌నాథ్ సూపర్ స్పెషాలిటి హస్పటల్‌ను వారు ప్రారంభించి మాట్లాడారు. పేద ప్రజలకు నాణ్యమై వైద్య సేవలను అతి తక్కువ ఫీజుతో అందించాలని సూచించారు. ఈ అవకాశాన్ని సూర్యాపేట పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు అంజద్‌అలీ, ఆసుపత్రి మేనేజ్‌మెంట్ డాక్టర్ అనంతుల అనూష, డాక్టర్ జీవన్, జితేందర్‌రెడ్డి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ఎఆర్ హెడ్ కానిస్టేబుల్‌గా ప్రమోషన్



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** ప్రభుత్వ ఉద్యోగులకు ప్రమోషన్లు మరింత బాధ్యతను పెంచుతాయని జిల్లా ఎస్‌పి కె నరసింహ అన్నారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎఆర్ కానిస్టేబుల్‌లకు ఎఆర్ హెడ్ కానిస్టేబుల్‌గా ప్రమోషన్ పొందిన వారు ఎస్‌పిని మర్యాదపూర్వకంగా కలవగా వారికి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. ప్రమోషన్ పొందిన వారిఇలో ఎస్‌కె యాసిన్, పి వెంకటేశ్వర్లు, శ్రీధర్, నాగేశ్వరరావు, రామకృష్ణ, లక్ష్మి నారాయణ, సొంద్ సాహెబ్, సుధాకర్, రమేష్ రెడ్డిలు ఉన్నారు. ఈ సందర్భంగా ఎస్‌పి కె నరసింహ మాట్లాడుతూ ప్రమోషన్‌తో బాధ్యతలు పెరుగుతాయని వాటికి అనుగుణంగా విధుల నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్‌పి నాగేశ్వర్ రావు, ఎఆర్ డిఎస్‌పి నరసింహచారి, పోలీస్ సంఘం అధ్యక్షులు రామచందర్ గౌడ్, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ నాగభూషణరావు, అడ్మిన్ ఆర్ఐ నారాయణరాజు, సిబ్బంది ఉన్నారు.

## భరత్ చంద్ర ను అభినందించిన కలెక్టర్

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** మండలంలోని శేరి గూడెం గ్రామానికి చెందిన భరత్ చంద్ర చారికి టెన్త్‌లో 73 శాతం ఉత్తీర్ణత సాధించడంతో జిల్లా కలెక్టర్ హనుమంత రావు భరత్ చంద్ర చారిని ఫోన్ చేసి అభినందించారు. భరత్ చంద్ర చారి మీ ఇంటికి వచ్చి సన్మానం చేస్తాను అని కలెక్టర్ చెప్పారు. నాకు ఇచ్చిన మాట ప్రకారం భరత్ చంద్ర చారి మంచి మార్కులు సాధించి పదవ తరగతి అనేది విద్యార్థికి మైలు రాయి లాంటిది అనేది భరత్ చంద్ర చారి నిరూపించారు. కలెక్టర్‌కు భరత్ చంద్ర చారి ఆయన తల్లి కుటుంబ సభ్యులు గ్రామస్తులు కలెక్టర్‌కు కృత జ్ఞతలు తెలిపారు.

## ఆర్థికసాయం అందజేత



**ప్రజాపక్షం/అనంతగిరి:** మునగాల మండలంలోని కలకోవ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మండవ కోటయ్య కుమారుడు శాంతిబాబు అనారోగ్యంతో మృతి చెందడంతో అనంతగిరి మండలానికి చెందిన ఎన్ఆర్ఐ బెల్లంకొండ రవి శాంతిబాబు కుమార్తె కార్తీకాకు పదివేల రూపాయల ఆర్థికసాయం చేశారు. అనంతరం శాంతిబాబు చిత్రపటానికిపూలమాలలు వేసి నివాళులర్పించారు. సిపిఎం నాయకులు, అనంతగిరి మండల నాయకులు పాల్గొన్నారు.

## రియాక్టర్ పేలడం విషాదకరం

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం) :** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండలం కాటేపల్లి గ్రామంలో గల ప్రీమియర్ ఎక్స్ ప్లోజీవ్ కంపెనీలో రియాక్టర్ పేలడంతో జరిగిన ప్రమాదంలో ముగ్గురు కార్మికులు మృతి చెందడం, నలుగురు కార్మికులు తీవ్ర గాయాల పాలుకావడం విషాదకరం అని ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు ఎమ్మెస్పి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ అన్నారు. ప్రమాదం లో మరణించిన కుటుంబాలకు రూ2 కోట్లు ఎక్స్ గ్రేషియా, గాయపడ్డ వారికి రూ50 లక్షలు ఎక్స్ గ్రేషియో ప్రకటించాలని డిమాండ్ చేశారు.భాధితులకు పరిహారం అందజేయడంలో ఏ మాత్రం ఆలస్యం అయినా,విచారణ లో ఆలస్యం జరిగినా భాధిత కుటుంభాల పక్షానా ప్రజా సంఘాలను కలుపుకొని ఉద్యమిస్తామని అన్నారు.

## పరామర్శ

**ప్రజాపక్షం/మోటకొండూరు :** యాదాద్రి భువనగిరి జిల్లా, మోటకొండూరు మండలం, కాటేపల్లిలో ప్రీమియర్ ఎక్స్ప్లోజివ్ కంపెనీలో మంగళవారం సాయంత్రం భారీ పేలుడు సంభవించగా జరిగిన ప్రమాదంలో ముగ్గురు యువకులు మరణించగా మరో ఆరుగురు మంది గాయపడడంతో విషయం తెలిసి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, తెలంగాణా బిసి పోలిటికల్ జెఏసి కో ఆర్డినేషన్ కమిటీ చైర్మన్ సూదగాని హరిశంకర్ గౌడ్‌లు ఫ్యాక్టరీలో సంఘటన స్థలానికి చేరుకొని పేలుడు సంభవించిన స్థలాన్ని పరిశీలించీ, బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీసీ పోలిటికల్ జెఏసి నాయకులు బత్తుల సిద్దేశ్వర్, బందారపు నర్సయ్య గౌడ్ పాల్గొన్నారు.



## మండల టాపర్‌గా పరకాల చరిత శ్రీ



**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** 2024/2025 విద్యా సంవత్సరంలో వెలువడిన పదవ తరగతి ఫలితాల్లో మండల టాపర్‌గా జిల్లా ఉన్నత పాఠశాల చెందిన పరకాల చరిత శ్రీ 521 మార్కులు సాధించడంతో ఎంఈఓ మహదేవరెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ మార్చి 2025 లో వెలువడిన పదవ తరగతి పలితాలలో ఆత్మకూర్ (యం)మండలం 98.47% ఉత్తిర్ణత సాదించటం జరిగిని, మండలం నందు బాలురు 95 మంది కి గాను 93 మంది ఉత్తిర్ణత సాధించారని,బాలికలు 101 మంది కి గాను 100 మంది ఉత్తిర్నత సాదించటం జరిగిందన్నారు. మొత్తం 196 మంది కి గాను 193 మంది ఉత్తీర్ణత సాధించారని వారన్నారు. 100 శాతం ఉత్తిర్ణత సాదించిన పాఠశాలలు జి.ప.ఉ.పా.కోరటికల్ ,జి.ప. ఉ.పా. పల్లెర్ల,జి.ప.ఉ.పా.కూరెళ్ ,కే.జి.బి.వి. ఆత్మకూర్ (యం) మండల టాపర్స గా ప్రథమ పర్కాల చరితా శ్రీ 521 జి.ప.ఉ.పా.ఆత్మకూర్ (యం), ద్వితీయ స్థానం రచ్చ సిరి 510 జి.ప.ఉ.పా.ఆత్మకూర్ (యం), తృతీయ స్థానం గడ్డం సోను 508 జి.ప.ఉ.పా. కూ రెళ్ళ, నాలుగు స్థానం చెరుకు కార్తిక 507 జి.ప.ఉ.పా.ఆత్మకూర్ (యం) సాధించారని వారు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపారు.

# సర్వేలు గురుకుల విద్యార్థుల ప్రభంజనం





**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** తెలంగాణ ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాలలో యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం సర్వేలు గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. మొత్తం 85 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 85 మంది ఉత్తీర్ణత సాధించి 100 శాతం ఫలితాలను సాధించింది. సంద్ర సాత్విక్ అనే విద్యార్థి 555 మార్కులతో మొదటి స్థానంలో నిలిచారు. అదేవిధంగా సుమారు 15 మంది విద్యార్థులు 540 పైగా మార్కులు సాధించారు. ఉత్తీర్ణులైన విద్యార్థులను గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సతీష్ కుమార్ అభినందించారు. అంతేకాకుండా మండలంలోని 8 ప్రభుత్వ పాఠశాలలో ఐదు పాఠశాలలు 100 శాతం ఉత్తీర్ణత సాధించగా మిగిలిన మూడు 97 శాతంకు పైగా ఉత్తీర్ణత సాధించాయి. నారాయణపురం లోని తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థి జూనైరా మహావిష్ అనే విద్యార్థిని 544 మార్కులు సాధించింది. ఈ ఫలితాలతో ప్రభుత్వ పాఠశాలలపై మరింత నమ్మకం పెరిగిలే పనిచేసిన ఉపాధ్యాయులను మండల విద్యాధికారి గోలి శ్రీనివాసులు అభినందించారు.

## పదవ తరగతి ఫలితాలలో సత్తా చాటిన విద్యార్థులు



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మార్చి నెలలో నిర్వహించిన పదవ తరగతి 2024/2025 వార్షిక పరీక్ష ఫలితాలలో పోచంపల్లి మండల వ్యాప్తంగా ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత ఉత్తమ ప్రతిభతో సత్తా చాటారు. బుధవారం ప్రకటించిన పరీక్ష ఫలితాలలో మండలంలోని ఎనిమిది జిల్లా పరిషత్ పాఠశాలలకు గాను వంక మామిడి జూలూరు పెద్దగూడెం జిబ్లాక్ పల్లి ఉన్నత పాఠశాలలు, బీసీ రెసిడెన్షియల్ ఉన్నత పాఠశాలలో, నాలుగు ప్రైవేటు పాఠశాలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. మార్కుల వారిగా 600 మార్కులకు గాను పోచంపల్లి పట్టణ కేంద్రంలోని కృష్ణవేణి పాఠశాలకు చెందిన బొమ్మ జతిన్ 574 మార్కులతో మొదటి స్థానంలోనూ సరస్వతీ విద్యా మందిర్ పాఠశాలకు చెందిన గీతిక, గౌతమి పాఠశాలకు చెందిన విద్యార్థిని పి రితిక 563 మార్కులతో ద్రెండవ స్థానంలో దేశ్ముఖి గ్రామంలోని జ్యోతిరావు పూలే ఉన్నత పాఠశాలకు చెందిన బి.వెంకటేష్ విద్యార్థి 557 మూడో స్థానంలోనూ టీజీ మోడల్ స్కూల్ పాఠశాలకు చెందిన విద్యార్థి షణ్ముఖ ప్రియా 549 మార్కులు సాధించి నాలుగో స్థానంలో ఉషోదయ పాఠశాలకు చెందిన విద్యార్థి స్నేహిత 542, పిల్లాయిపల్లి ప్రభుత్వ పాఠశాలకు చెందిన శ్రీజ 538 మార్కులు ఐదు అరో స్థానంలో నిలిచారు. కాగా మొత్తం 414 మంది పరీక్షకు హాజరు కాగా 405 మంది ఉత్తీర్ణత సాధించారు బాలురు 224 గాను 220 బాలికలు 190 కి గాను 184 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మొత్తం ఉత్తీర్ణత శాతం కాగా పట్టణ కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల 98.66, బాలికల ఉన్నత పాఠశాల 96.84 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ తెలిపారు.

## పిల్లలు అదృష్టవంతులు

**ప్రజాపక్షం/భువనగిరి :** పాఠశాలలకు వేసవి సెలవులు రావడంతో భువనగిరిలోని విద్యానగర్ కాలనీలో ఒక మైదానంలో పిల్లలు క్రికెట్ ఆటను ఆడుతున్నారు. బిఆర్ఎస్ రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవి చంద్ర స్థానిక విద్యానగర్ కాలనీలో ఒక ప్రైవేట్ కార్యక్రమానికి హాజరయ్యారు. అనంతరం హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణం అయ్యారు. ఆ సందర్భంలో మైదానంలో ఆడుకుంటున్న పిల్లల్ని చూశారు. వాళ్లదగ్గర సరియైన అట వస్తువులు లేవు. ఇది గమనించిన ఆయన వాలని మోటివేట్ చేయడానికి వాలని అతనికి కార్ లో ఎక్కించుకున్నారు. స్థానిక స్పోరట్స్ షాప్ కి తీసుకెళ్లి అందరికి బ్యాట్, బాల్స్, ఒక కిట్ ఇపించి, ఇంటిదగ్గర వదిలి వెళ్లారు. పిల్లలు మంచిగా చదువుకొని, ఆటలు ఆడి దేశానికి మంచి పేరు ప్రతిష్టలు తేవాలని ఆయన వాళ్లని ప్రోత్సహించాడు. ఆట



వస్తులు పిల్లలకు రావడంతో అదృష్టవంతులయ్యారు. పిల్లల ఆనందంతో గడిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి సీనియర్ బిఆర్ఎస్ నాయకులు నక్కల చిరంజీవి యాదవ్, పబ్బతి హరికిషన్ గౌడ్, గుండెబోయిన సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## కాకతీయ విద్యార్థుల విజయభేరి

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో జిల్లా కేంద్రంలోని కాకతీయ హైస్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లు పాఠశాల చైర్మన్ గుండా హరి నారాయణ, ప్రిన్సిపల్ గాలి రమేష్‌లు తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని 60ఫీట్ల రోడ్డులోని పాఠశాలలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను సన్మానించి అభినందించారు. ఈ స ందర్భంగా వారు మాట్లాడుతూ తమ పాఠశాలకు చెందిన ఎ శ్రీ చందననే విద్యార్థిని 600 మార్కులకుగాను 576 మార్కులు సాధించినట్లు తెలిపారు. 10మంది విద్యార్థులకు 560కి పైగా మార్కులు, 36మందికి 500లకు పైగా మార్కులు సాధించినట్లు తెలిఇపారు. విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించేందుకు కృషి చేసిన ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## చిట్యాల మండలంలో 99% ఉత్తీర్ణత

**ప్రజాపక్షం/చిట్యాలః** నల్లగొండ జిల్లా చిట్యాల మండలంలో బుధవారం విడుదలైన ఫలితాలలో 99% మంది విద్యార్థులు ఉత్తీర్ణతను సాధించారు. మార్చి 2025లో జరిగిన పరీక్షలలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన 469 మంది బాల బాలికలు పరీక్షలకు హాజరుకాగా 465 మంది ఉత్తీర్ణత సాధించారు. 11 ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 268 మంది విద్యార్థులకు గాను 264 మంది ఉత్తీర్ణతతో 98.5% సాధించగా, 6 ప్రైవేట్ పాఠశాలలకు చెందిన 201 మంది విద్యార్థులకు అందరూ ఉత్తీర్ణులై 100% ఫలితాన్ని సాధించారు. 570, 567 మార్కులతో మండల ప్రథమ, ద్వితీయ స్థానాలను స్థానిక లొయెోలా హైస్కూల్‌కు చెందిన ఏనుగు మోహన, గుంటోజు సిరి చందనలు సాధించగా, 565 మార్కులతో తృతీయ స్థానాన్ని నేరడ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని కర్నాటి శృతి సాధించింది. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, పాఠశాలల యజామాన్యాలకు, ఉపాధ్యాయులకు మండల విద్యాశాఖాధికారి సైదా నాయక్ అభినందనలు తెలియజేశారు.

## ఆదిత్య విద్యార్థుల ప్రతిభ



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** వెలువడిన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో పట్టణంలోని ఆదిత్య పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటినట్లు కరస్పాండెంట్ మారుతి అమరేందర్‌రెడ్డి తెలిపారు. ఎం. ఇందు 573, జి.అక్షయ 570, జె.అక్షర 566, సీహెచ్. వెన్నెల 563, ఎస్.సాయిశ్రీ 562, ఉమేష్ 558, భవాని 557, అబ్దుల్ రెహమాన్ 555, జ్ఞానేశ్వర్ 554, నందిని 552, జీవన్‌కుమార్ 550 మార్కులు సాధించి వందశాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాదించినట్లు తెలిపారు. కార్యక్రమలో ప్రిన్సిపాల్ బంటు నాగరాజు, ఉపాధ్యాయులు కట్టా అనిత తదితరులు పాల్గొన్నారు.

**పది ఫలితాల్లో సెయింట్‌జాన్స్ విద్యార్థుల ప్రతిభ**

పట్టణంలోని సెయింట్‌జాన్స్ విద్యార్థులు వెలువడిన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో సంచలన ఫలితాలు సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ అలుగుబెల్లి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. జి.వెన్నెలు 573, ఎం.శివప్రసాద్ 564, పి.శివకుమార్ 550, డి.మాధవి 548, కె.దీపక్ 547, కె.నవ్య 546, కె.వైష్ణవి 545, టి.హర్షిణి 545, కె.శ్రీవిద్య 541 మార్కులు సాధించగా 500 మార్కులకు పైగా 38 మంది విద్యార్థులు సాధించగా 66 మంది విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ప్రతిభ చాటిన విద్యార్థులను ఆయన స్వీట్లు తినిపించి అభినందించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ అలుగుబెల్లి శిరీష, ఉపాద్యాయులు మల్లిఖార్జున్, శ్రీనివాస్, విజయ్‌శంకర్, లోకేష్, నాగరాజు, పరమేశ్వరి, నాగలక్ష్మి , పద్మ, నిర్మల, సుమన్ తదితరులు పాల్గొన్నారు.





## దేవిచరణ్ కుటుంబానికి పరామర్శ

**ప్రజాపక్షం/మోటకొండూరు** : ప్రీమియర్ ఎక్స ప్లోసివ్స్ బాంబు పేలుడులో మృతి చెందిన మోటకొం డూర్‌కు చెందిన చందోజు దేవిచరణ్ కుటుంబాన్ని మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి పరా మర్శించి వారి కుటుంబనికి అండగా ఉంటాం కంపె నీ యాజమాన్యంతో మాట్లాడి న్యాయం చేస్తామని క హామి ఇచ్చి రూ.10 వేలు ఆర్థిక సహాయం అంద జేశారు. ఈ కార్యక్రమంలో మోటకొండూర్ మండల అధ్యక్షులు బొట్ల యాదయ్య, మండల ప్రధాన కార్యదర్శి ఎగ్గిడి కృష్ణ, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు భూమండ్ల అయిలయ్య, మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు యండి బురాన్, ఆలేరు నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శులు జీవిలికపల్లి వెంకటేష్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు సన్మానం




**ప్రజాపక్షం/తుర్కపల్లి** : మండల కేంద్రంలోని పడాల ముత్యాలు మెమోరియల్ హై స్కూల్‌లో రాష్ట్ర వ్యాప్తంగా విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ ను కనబర్చిన విద్యార్థులను పాఠశాల కరెస్పాండంట్ పడాల శ్రీనివాస్ శాలువాలతో సత్క రించి సన్మానించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని, పై స్థాయిలో వెళ్లాలని వారికి దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధా నోపాధ్యాయులు లక్ష్మీ నరసింహ రెడ్డి, ఉపాధ్యా యులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పది ప్రథమస్థానంలో పెండెం ఉదయ్ కుమార్

**ప్రజాపక్షం/తుర్కపల్లి** : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంబుధవారంనాడు ప్రకటించిన 202425 విద్యా సంవత్సరపు పదవ తరగతి వార్షిక పరీక్ష ఫలితాల్లో మండల కేంద్రానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎం.తుర్కపల్లి విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. అబ్బాయిలు 16 మంది, అమ్మాయిలు ఏడుగురు అబ్బాయిలు పరీక్షలకు హాజరుకాగా అందరూ ఉత్తీర్ణులు అయ్యారు.ఇందులో భాగంగా 506 మార్కులు సాధించి పెండెం ఉదయ్ కుమార్ ప్రథమ స్థానంలో నిలువగా, 488 మార్కులతో కోట శృతి ద్వితీయ స్థానం, 487 మార్కులతో పెండెం శ్రీలక్ష్మి ప్రసన్న, పెండెం సాయిరాం తృతీయ స్థానంలో నిలిచారు.





# పది ఫలితాల్లో 'న్యూస్' విద్యార్థుల ప్రతిభ




**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** పదో తరగతి ఫలి తాల్లో నల్గొండ జిల్లా కేంద్రంలోని యాటకన్నారెడ్డి కాలనీలోని న్యూస్ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారు. పదో తరగతి ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు జి.వాగ్దేవి 573, ఎం.యోజన 569, ఎస్. సాత్విక 564, ఎం. నందకిషోర్ రెడ్డి 562, సిహెచ్. రేవంత్ సాయి 560, ఎం. ప్రణతి 559, కే.సాయి ప్రసన్న 558, ఎం. జగన్ మోహన్ రెడ్డి 554, జి. వివేకా నంద 553 సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ గంట్ల అనంతరెడ్డి మాట్లాడుతూ 39 మంది విద్యార్థులు మరియు పరీక్షకు హాజరైన ప్రతి విద్యార్థి కూడా మొదటి శ్రేణిలో ఉత్తీర్ణత కావడం ప్రతి విద్యార్థి పై తీసుకునే శ్రద్ధకు నిదర్శనం తెలిపారు. ఈ ఫలితాలకు ఉపాధ్యాయుల నిరంతర కృషి, మరియు ప్రత్యేక ప్రణాళిక, తల్లిదండ్రుల సహకారంతో సాధ్య మైంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ గంట్ల అనంతరెడ్డి, హెడ్ మిస్ట్రెస్ గంట్ల పద్మ, ప్రిన్సిపల్ అలుగుబెల్లి తిరుమలరెడ్డి, అలుగుబెల్లి స్పందన, ఫాతిమా, పర్వత రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, నగేష్, కార్తీక్ రెడ్డి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# పది ఫలితాల్లో ప్రతిభ చాటిన స్పందన



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** పది ఫలితా లలో కొండమల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన బొడ్డు పల్లి స్పందన 600 మార్కులకు గాను 561 మార్కులు సాధించి ప్రతిభ చాటింది, కొర్ర మహేందర్ 528 మార్కులు, ఆంగోతు సందీప్ 517 మార్కులు, ఇస్లావత్ చందు లాల్ 515 మార్కులు, గొడకొండ్ల మానస 501 మార్కులు సాధించి ప్రతిభ చాటారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులందరిని ఎంఈవో నాగేశ్వర్‌రావు అభినందిం చారు. ఈ కార్యక్రమంలో సినియర్ ఉపా ధ్యాయులు మల్లెల జనార్ధన్‌రెడ్డి, కట్టబో యిన శ్రీనివాస్‌యాదవ్, సరస్వతి, ప్రభా వతి, యాదయ్య, సైదులు, బాబు, శ్రీను నాయక్ తదితర ఉపాధ్యాయులు పాల్గొ న్నారు.

# ప్రభుత్వ సర్వీసులో సేవలే ముఖ్యం



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** ప్రభుత్వ సర్వీస్ లో పదవి ముఖ్యం కాదని, అందించిన సేవలే ముఖ్యమని స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ రాజ్ కుమార్ అన్నారు. సమాచార శాఖలో 32 సంవత్సరాల పాటు సుదీర్ఘ సేవలందించి బుధవారం జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో పదవి విరమణ చేసిన ఆఫీస్ అవార్డునెట్ కొండమ్మ పదవి విరమణ సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా అద నపు కలెక్టర్ మాట్లాడుతూ శ్రీమతి కొండమ్మ ఆఫీస్ సబార్డినెట్ అయినప్పటికీ ఆమె అందించిన సేవలు మరువలేనివని ,ముఖ్యంగా నిత్యం పనులతో బిజిగా ఉండే సమాచార శాఖలో సమర్థవంతంగా పనిచేసే అధికారుల మన్ననలను పొంది పదవి విర మణ పొందడం సంతోషకరమైన విషయం అని అన్నారు. పదవి విరమణ తర్వాత ఆయురారోగ్యా లతో సుఖంగా ఉండాలని ఆయన ఆకాంక్షిం చారు.జిల్లా సమాచార శాఖ సహాయ సంచాలకులు యు.వెంకటేశ్వర్లు, కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ సిహెచ్ శ్రీనివాస్, రికార్డ్ అసిస్టెంట్ యాదన్న తదిత రులు మాట్లాడారు. ఈ పదవి విరమణ కార్యక్రమా నికి కార్యాలయ సిబ్బంది సహదేవ్, రేణుక, పర్వీన్ తోపాటు, ఆనంద్ తదితరులు హాజరై పదవి విరమణ పొందిన కొండమ్మను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

## రైతులను మోసం చేస్తున్న ప్రభుత్వం : అనంతుల


**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలంలోని వెల్మజాల గ్రామంలోని ఐకెపి సెంటర్‌లో గత 15రోజుల క్రితం ఆలేరు ఎంఎ ల్‌ఏ బీర్ల అయిలయ్య చేతుల మీదుగా అట్టహాసంగా ప్రారంభించిన నేపథ్యంలో సెంటర్‌కు ప్రభుత్వం ఆధ్వర్యంలో తాలు యాత్రాన్ని అందజేయడం జరి గింది. అయితే ఐకెపి సెంటర్ నిర్వహకులు మాత్రం రైతులు వద్ద నుండి బస్తాకు 5 రూపాయలు వసూలు చేస్తున్నారని, దళారుల భారిన పడకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని అమ్మి మద్దతు ధరను పొందుదామనుకునే లోపే సెంటర్ నిర్వహ కులు బస్తాకు 5 రూపాయలు వసూలు చేయడంతో రైతులు ఎవరికి చెప్పుకోలేక ఆందోళన వ్యక్తం చేస్తు న్నారని తక్షణమే ప్రభుత్వం స్పందించి రైతుల వద్ద నుండి వసూలు చేస్తున్న డబ్బులను వసూలు చేయ కుండా చర్యలు తీసుకోవాలని సిపిఐ మండల కార్య దర్శి అనంతుల రామచంద్రయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇట్టి విషయంపై ఏపివోను వివ రణ అడగగా రూ. 4లక్షలతో మండల సమైఖ్య నుండి యంత్రాన్ని కొనుగోలు చేశామని దాని యొక్క వ్యవహారానికి రూ. 5 వసూలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## పిఎం మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ





**ప్రజాపక్షం/గుండాల**; బుధవారం వెలువడిన పది ఫలితాల్లో గుండాల మండల కేంద్రంలోని పిఎం మోడల్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. 600 మార్కులకు గాను చిటుకుల శివ 557 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచాడు. రొయ్యల వెన్నెల 538 మార్కులు, పొన్నగాని శ్రావ్య 530 మార్కులు సాధించారు. పాఠశాల మొత్తం 99 శాతం పాస్ పర్సెంటేజ్ నమోదు అయినట్లు పాఠ శాల ప్రిన్సిపాల్ రాము తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం అభి నందించారు.




## వ్యాధి నిరోధక టీకాలు అందించాలి

**ప్రజాపక్షం/భువనగిరిరూరల్** : ప్రతి గర్భిణీ స్త్రీకి, పిల్లలకి పూర్తి వ్యాధి నిరోధక టీకాలు అందించాలని జిల్లా వ్యాధి నిరోధక టీకాలు అధికారి డాక్టర్ రామకృష్ణారావు తెలిపారు. భువనగిరి మండలం బొల్లెపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో పనిచేస్తున్నటువంటి పల్లెదవ ఖానా అనంతారం లో నిర్వహిస్తున్న విలేజ్ హెల్త్ అండ్ న్యూట్రిషన్ డే ని జిల్లా వ్యాధి నిరోధక టీకాలు అధికారి డాక్టర్ రామకృష్ణారావు ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పెషల్ వ్యాక్సినేషన్ కార్యక్రమంలో భా గంగా పోయిన వారం 20 నుంచి 26వ తేదీ వరకు ప్రత్యేక టీకాల కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. అనంతారము పల్లె దవాఖాన రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిడిమియోలోజిస్ట్ నరసింహ, హెల్త్ అసిస్టెంట్ వసుధ, సురేష్ కుమార్, రమాదేవి, లింగ లక్ష్మి శోభ ఆశా కార్యక ర్తలు పాల్గొన్నారు.

## సాధారణ ప్రసవాలు పెరగాలి



**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం** : సాధారణ ప్రసవాలు పెరి గేలా చూడాలని యాదాద్రి భువనగిరి జిల్లా డిఎంహెచ్ఓ డాక్టర్ మనోహర్ సూచించారు. సాధారణ తనిఖీల్లో భాగంగా బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని సిబ్బంది హాజరు రిజిస్టర్‌లను పరిశీ లించారు. అదేవిధంగా ప్రతిరోజు జరుగుతున్న ఓపి వివరాలను స్థానిక వైద్యాధికారి ణిని అడిగి తెలుసుకున్నారు. ప్రసవాల కోసం ఆసుపత్రికి వచ్చే వారి సంఖ్య పెరిగేలా చూడాలని ఆదేశించారు. స్థానిక పిహెచ్సిలో లేడీ డాక్టర్ అందుబాటులో ఉన్నదని గర్భిణీ స్త్రీలు ఇక్కడే ఆరోగ్య పరీక్షలను చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారిని డాక్టర్ రవీణ, ఆస్పత్రి సిబ్బంది ఉన్నారు.

## అద్భుత కళాఖండం యాదాద్రి క్షేత్రం

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్** : ప్రపంచ వ్యాప్తంగా కార్మికుల కృషి విజయాలను గౌరవించడానికి అంకితం చేయబడిన ఒక ప్రత్యే క రోజు మేడే అని బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీని వాస్ అన్నారు. ఆర్థిక వృద్ధి, సామాజిక పురోగతిని నడిపించడంలో కార్మికులు పోషించే కృషి, అంకితభావం ముఖ్యమైన పాత్రను గుర్తించే రోజు మేడే నే అని ఆయన తెలిపారు. కార్మిక దినోత్సవం కార్మికుల హక్కులు, న్యాయమైన వేతనాలు, సురక్షితమైన పని పరి స్థితుల కోసం వాదించడంలో కార్మిక ఉద్యమం యొక్క చారిత్రా త్మక పోరాటాలు, విజయాలను గుర్తుచేస్తుందని చెప్పారు.

## సీఎం సహాయ నిధి పేదలకు వరం



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పేదలకు సీఎం సహాయ నిధి వరం లాంటిదని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని 27వ వార్డుకు చెందిన పగడాల ఇందిరమ్మ అనే మహిళకు మంజూరైన సీఎం సహాయ నిధి చెక్కును బుధవారం ఆయన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందచేసి మాట్లాడారు. ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరు సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో చిలుకూరు బాలు, దేశిడి శేఖర్‌రెడ్డి, గొట్టిముక్కుల లక్ష్మ ణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంవిఆర్ స్కూల్ విద్యార్థులకు అత్యధిక మార్కులు



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** పదవ తరగతి ఫలితాలలో ఎంవిఆర్ స్కూల్ కు చెందిన విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించి నల్లగొండ పట్టణంలో పాటు జిల్లాలో టాప్ ర్యాంకులో నిలిచారు. వి అక్షిత రెడ్డి 586,డి ప్రణయ్ రెడ్డి 571,దీక్షిత 571 మీనాక్షి తోపాటు మరికొందరు విద్యార్థిని విద్యార్థులు 570 మార్కులు సాధించారని ఎంవిఆర్ విద్యాసంస్థల చైర్మన్, కరస్పాండెంట్ కొలనుపాక గీత రవికుమార్ అభినందించి సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫలితాలు ఏవైనా ఎంవిఆర్ విద్యాసంస్థల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావడం జరుగుతుందని అన్నారు. పాఠశాలలో క్రమశిక్షణతో కూడిన ఉపాధ్యాయులు బోధనతో విద్యార్థుల మంచి ఫలితాలు తీసుకురావడం జరుగుతుందన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి అత్యుత్తమ ఫలితాలు తీసుకొచ్చేందుకు పాఠశాల యజమాన్యం,ఉపాధ్యాయుల కృషి చేస్తారన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మేరెడ్డి రఘునందన్ రెడ్డి, అహ్మద్ అలీ, ఎంవిఆర్ శాంతి నగర్ స్కూల్ ప్రిన్సిపాల్ కళ్యాణ్ శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# మధుసూదన్ రెడ్డి పదవీ విరమణ



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** విద్యారంగంలో 28 సంవత్సరాలుగా విశిష్ట సేవలు అందించిన ఏదుళ్ళ మధుసూదన్ రెడ్డి మంత్రి కోమటిరెడ్డి పిఏగా కూడా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేశాడని డిఈఓ బిక్షపతి అన్నారు.జిల్లా విద్యాశాఖ కార్యాలయం అసిస్టెంట్ ప్రోగ్రాం అధికారి ఏదుళ్ళ మధుసూదన్ రెడ్డి పదవి విరమణ సందర్భంగా బుధవారం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో కార్యాలయ అధికారులు, సిబ్బంది మధుసూదన్ రెడ్డి, జ్యోతి దంపతులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా డిఈఓ బిక్షపతి మాట్లాడుతూ మధుసూదన్ రెడ్డి విద్యాశాఖలో అంకితభావంతో పనిచేశాడని కొనియాడారు.ఉపాధ్యాయ సంఘాలు, ఉపాధ్యాయులు పలు సమస్యల పరిష్కారానికి ఆయన వద్దకు వెళ్లిన మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేశాడని అన్నారు.ఎక్కడ పనిచేసిన క్రమశిక్షణ, అంతంత భావంతో పనిచేశాడని అన్నారు. .ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బురి శ్రీనివాస్ రెడ్డి , వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, విద్యాశాఖ ఎడిరమాచారి, యూసుఫ్ షరీఫ్, ఏఎంఓ రామచంద్రయ్య, ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ సత్తెమ్మ, కార్యదర్శి కొమ్ము శ్రీనివాస్, యేసు ఆదినారాయణ, సూపరింటెంట్ మోహన్, మధుసూదన్ రెడ్డి కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు ఎదుల్ల శ్రీధర్ రెడ్డి, కోమటిరెడ్డి పృధ్విధర్ రెడ్డి, ఏదుల వెంకట్రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, కాలం వెంకటరెడ్డి, మందడి నర్సిరెడ్డి, లింగాల అనిల్ రెడ్డి, జ్యోతి, లక్ష్మి పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్‌ను ఆపివేయాలి



సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం** : చత్తిస్ ఘడ్ రాష్ట్రంలోని అడవుల్లో నిక్షితమై ఉన్న ఖనిజ సంపదను పెట్టుబడిదారులకు దోచి పెట్టేందుకే ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టుల పేర అమాయకులైన ఆదివాసీలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం హత్యలు చేస్తుందని సీపీఐ(ఎం)రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ విమర్శించారు. బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం కేంద్రంలోని అమరవీరుల స్మారక భవనంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మావోయిస్టులు కోరుకుంటున్న విధంగా వారితో శాంతి చర్చలు జరపాలన్నారు. చత్తిస్ ఘడ్ రాష్ట్రం కర్రగుట్టల ప్రాంతం నుంచి కేంద్ర,రాష్ట్ర పోలీస్ బలగాలను వెంటనే వెనక్కి రప్పించాలన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో లక్షల కోట్ల అవినీతి జరిగిందంటూ చేస్తున్న ఆరోపణల వివరాలు అఖిలపక్ష పార్టీల ముందు ఉంచాలన్నారు. అధికారులు చేపట్టిన నివేదికలు బయట పెట్టాలన్నారు. బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలపై దృష్టి పెట్టకుండా స్త్రీలను అగౌరవపరిచే విధంగా అందాల పోటీలు నిర్వహించేందుకు ఆరాటపడుతున్నదని విమర్శించారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు వెంటనే అమలు చేయాలన్నారు.రైతులు పండించిన ధాన్యాన్ని వెంటనే తూకం వేస్తూ ధాన్యం డబ్బులను రైతుల ఖాతాలో జమ చేయాలన్నారు. శివన్న గూడెం రిజర్వాయర్ నుంచి రాచకొండ ఎత్తిపోతల పథకం చేపట్టి చౌటుప్పల్, నారాయణపురం మండలాలతో పాటు రంగారెడ్డి జిల్లా ప్రజలకు సాగునీరు అందించాలన్నారు. రాష్ట్రంలో ఉన్న పెండింగ్ ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేసి రైతులకు సాగు నీరు అందించాలన్నారు. మే 1 నుంచి 8 వరకు మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కేంద్రంలోని బిజెపి ప్రజా సమస్యలను పక్కనపెట్టి ప్రజల మధ్య విభేదాలు సృష్టించే పనిలో పడ్డదని ఆరోపించారు.ఈ సమావేశంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.శ్రీనివాసచారి, మండల కార్యదర్శి దోడ యాదిరెడ్డి, సీనియర్ నాయకులు దోనూరు నర్సిరెడ్డి, సుర్కంటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నర్సిరెడ్డి, చింతకాయల నరసింహ తదితరులు ఉన్నారు.

# పిడుగుపాటుకు రెండు ఎద్దుల మృతి



**ప్రజాపక్షం/డిండి;** డిండి మండలంలోని బ్రహ్మణపల్లి గ్రామానికి చెందిన రైతు జబ్బు పెద్దయ్యకు చెందిన 2 ఎద్దులు పొలం వద్ద పిడుగుపాటుకు గురై బుధవారం మృతి చెందాయి. విషయం తెలుసుకొని తహశీల్దార్ ఆంజనేయులు సిబ్బందితో కలిసి ఘటన స్థలానికి చేరుకొని మృతి చెందిన ఎద్దులను పరిశీలించారు. రైతును వివరాలు అడిగి తెలుసుకొనగా రైతు అధికారుల వద్ద కన్నీటిపర్యంతమయ్యాడు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వెంట సినియర్ అసిస్టెంట్ ముస్తఫా, సర్వేయర్ ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌పిఆర్ స్కూల్ విద్యార్థుల హవా

**ప్రజాపక్షం /నార్కట్‌పల్లి :** 2024/25 పదో తరగతి ఫలితాల్లో పట్టణానికి చెందిన యస్‌పిఆర్ పాఠశాల విద్యార్థిని , విద్యార్థులు 100 శాతం ఫలితాలు సాధించారని ఆ పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. అత్యధిక మార్కులు సాధించిన శరణ్య 563, అంకుశరెడ్డి 557, సాత్విక్ రెడ్డి 550 మార్కులు సాధించారని ఆయన తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులను పాఠశాల డైరెక్టర్లు, విష్ణుమూర్తి, ఉపేందర్, ఉమామహేశ్వర్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## 95.62 శాతం ఉత్తీర్ణత

**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి :** తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన పది తరగతి ఫలితాలలో మండలం పరిధిలో పరీక్షకు హాజరై ఉత్తీర్ణత గా 95.62 శాతం సొందించారని మండల విద్యాధికారి కుకుట్ల నర్సింహ్మా తెలిపారు. బుధవారం విడుదలైన 202425 విద్యా సంవత్సర ఫలితాలు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రైవేటు పాఠశాల విద్యార్థులతో ధీటుగా రాశారని మంచి ఫలితాలను ప్రభుత్వ పాఠశాలలు కూడా సాధించాయని ఈ సందర్భంగా తెలిపారు.

## పది ఫలితాల్లో సత్తా చాటిన డిండి విద్యార్థులు







**ప్రజాపక్షం/డిండి;** బుధవారం విడుదలైన పది ఫలితాల్లో మండలంలో మొత్తం పదవ తరగతి విద్యార్థులు 399 మంది పరీక్షకు హాజరు కాగా అందులో 374 మంది విద్యార్థులు పాస్ అయినట్లు, 25 మంది విద్యార్థులు ఫెయిల్ అయినట్లు మండల విద్యాధికారి ఇస్లావత్ గోప్యనాయక్ తెలిపారు. మండలంలో పాస్ పర్సెంటేజ్ 93.73 శాతం కాగా మండలంలో అత్యధిక మార్కులు ఆర్. ఘన కీర్తి 549, రహ్మత్ ఫాతిమా 541, డిండి ఆదర్శ పాఠశాల విద్యార్థులు సాధించగా, చెరుకుపల్లి హై స్కూల్ విద్యార్థిని పందెం నవ్యశ్రీ 521 మార్కులు సాధించింది. మండలంలోని చెరుకుపల్లి హైస్కూల్ విద్యార్థులు పది ఫలితాల్లో ప్రభంజనం సృష్టించారు. 36 మంది విద్యార్థులకు గాను 35 మంది విద్యార్థులు పాస్ అయ్యారని 97.22 శాతం ఉత్తీర్ణత శాతం సాధించారు. అత్యధిక మార్కులు సాధించిన నవ్యశ్రీతో పాటు విద్యార్థులను, ఉపాధ్యాయ బృందాన్ని ప్రధానోపాధ్యాయులు గోప్యానాయక్ అభినందించారు.

## అంబలి కేంద్రం ఏర్పాటు



**ప్రజాపక్షం/డిండి;** స్మర్ణ స్వస్థత ప్రార్థన మందిరం డిండి పాస్టర్ ఈ. మణెమ్మ ఆధ్వర్యంలో బుధవారం డిండి బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన వేసవి అంబలి కేంద్రంను డిండి టౌన్ బిఆర్ఎస్ అధ్యక్షులు గిరమోని శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పున్న లింగమయ్య, పీర్ మహ్మద్, గుర్రం సురేష్, రేణయ్య, పుణ్యమూర్తి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# పది ఫలితాల్లో బాలికలదే పైచేయి

- జిల్లాలో 91.49 శాతం ఉత్తీర్ణత
- గత ఏడాది కంటే మెరుగైన ఫలితాలు
- రి కౌంటింగ్ కోసం మే 15 ఆఖరి తేది




**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** జిల్లాలో పదో తరగతి ఫలితాల్లో బాలికలే పై చేయి సాధించారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 91.49 శాతం ఉత్తీర్ణతా శాతం నమోదైంది. ఈ ఫలితాలు గత ఏడాదితో పోలిస్తే 1.10 శాతం పెరిగాయి. ఈ ఏడాది పది పరీక్షలు 12250 మంది హాజరు కాగా 11208 పాసయ్యారు. బాలికలు 6279 మందికి గానూ 5888 మంది, బాలురు 5971 మందికి గానూ 5320 మంది ఉత్తీర్ణులయ్యారు. బాలిక కంటే బాలురు 4.67 శాతం తక్కువ ఫలితాలు నమోదు చేసుకున్నారు. ఈ ఏడాది ప్రభుత్వ విద్యాలయాల్లో మెరుగైన ఫలితాలు నమోదయ్యాయి.

**దుమ్ముగూడెం మండలంలో 98.16 శాతం ఫలితాలు...**

దుమ్ముగూడెం మండలంలో 98.16 శాతం ఉత్తీర్ణత నమోదైంది. మండల టాపర్‌గా జెడ్పిహెచ్ఎస్ నర్సాపురం పాఠశాలకు చెందిన శ్రావ్య 526 (తెలుగు మీడియం), పాలంచ చంద్ర హాసిని 564(ఇమీ) మార్కులు సాధించి మండల టాపర్లుగా నిలిచారు. మండలంలోని 9 బడుల్లో నూరు శాతంఫలితాలు రాగా మరికొన్నిట్లో ఉత్తీర్ణతా శాతం తగ్గింది.

**చర్ల మండలంలో...**

చర్ల మండలంలో 76 శాతం ఉత్తీర్ణత నమోదైంది. మండలంలో 195 మంది పరీక్షలకు హాజరుకాగా, మండల టాపర్లుగా కె ఝాను 6562 మార్కులు సాధించింది. పి స్వరూప 539 సాధించడం విశేషం.

# కగార్ ఆపరేషన్‌ను నిలిపి వేయాలి

-రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్



**ప్రజాపక్షం/ఖమ్మం :** కగార్ ఆపరేషన్‌ను వెంటనే నిలిపి వేసి ప్రజాస్వామిక హక్కులను కాపాడాలని అఖిల పక్ష సమావేశం డిమాండ్ చేసింది. బుధ వారం స్థానిక మంచికంటి ఫంక్షన్ హాల్‌లో జరిగిన రౌండ్ టేండ్ సమావేశంలో పాల్గొన్న వక్తలు ఆదివాసీలపై జరుగుతున్న దాడిని నిలిపివేసి శాంతి చర్చలు జరపాలని కర్రెగుట్టల నుంచి పోలీస్ బలగాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా వ్యవహరిస్తుందని అమాయక ఆదివాసీలపై నిర్బంధాన్ని అమలు చేస్తుందని వక్తలు ఆరోపించారు. ఈ సమావేశానికి రవిమారుత్, స్పర్శ భాస్కర్, కిషన్ నాయక్ అధ్యక్ష వర్గంగా వ్యవహరించగా సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సిపిఐజిల్లా నాయకులు శింగు నర్సింహారావు, మాజీ ఎంఎల్‌సి పోట్ల నాగేశ్వరరావు, ఎన్డి నేత ఆవునూరి మధు, బిఆర్ఎస్ నాయకులు పగడాల నాగరాజు, బిచ్చాల తిరుమలరావు, గోపగాని శంకర్‌రావు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు తొండపు వెంకటేశ్వర్లు, విద్యావేత్త ఐవి రమణారావు, సమత శ్రీధర్, పీపుల్స్ జేఏసి కన్వీనర్ దేవిరెడ్డి విజయ్, కార్యదర్శి చిర్రారవి పాల్గొన్నారు.

# ధాన్యం తరలించాలని రైతుల రాస్తారోకో

-తరుగు పేరుతో 5 కేజీల కోతను అరికట్టాలి

-తడిసిన ధాన్యాన్ని బేషరతుగా కొనాలని డిమాండ్




**ప్రజాపక్షం/కూసుమంచి :** మండలంలోని చేగొమ్మ ప్రాథమిక సహకార పరపతి సంఘం (పిఏసిఎస్) ఆధ్వర్యంలో చింతల తండ వద్ద ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో కాటా వేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని రైతులు రాస్తారోకో చేశారు. వివరాల్లోకొస్తే గత 25 రోజులుగా ధాన్యమును కొనుగోలు కేంద్రం కు తీసుకువచ్చిన రైతులు ఇప్పటివరకు కాటాలు వేసిన ధాన్యమును తరలించక అదేవిధంగా బుధవారం అకాల వర్షం రావడంతో రైతులు ఒక సారి బగ్గుమన్నారు. తమ ధాన్యం బస్తాలు తడిసిపోతున్నాయని ఇంకా కొనుగోలు కేందర్రంలో ఉన్న ధాన్యాన్ని తూకం వేయడం లేదని రైతులకు ఒక కింటాకు లావు ధాన్యానికి ఐదు కేజీల కోత లేకుండా చూడాలని, సన్న ధాన్యానికి ఒక కేజీ కోత కూడా లేకుండా చూడాలని, ఆవేదన చెందిన రైతులందరూ ముందుగా ఏ పార్టీతో సంబంధం లేకుండా స్వచ్ఛందంగా కూసుమంచి ఖమ్మం రహదారిపై చేగొమ్మ క్రాస్ రోడ్డు వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు తమ ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని దాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద తార్పిన్ పట్టాలు ఏర్పాటు చేయాలని, ఇంకా ఎటువంటి ఆలస్యం జరగకుండా వచ్చిన ధాన్యాన్ని వెంట వెంటనే మిల్లులకు తరలించాలని అధికారుల నిర్లక్ష్యం వీడి రైతులను శ్రద్ధతో పట్టించుకోని పని చేయాలని డిమాండ్ చేశారు. మరి కొంత సమయం తర్వాత రైతుల ధర్నాలను ఉద్దేశించి రైతు సంఘం నాయకులు బికసాని గంగాధర్ రాస్తారోకో వద్దకు చేరుకొని రైతులను ఉద్దేశించి తమ మద్దతు తెలిపి ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాల్లో సమస్యలను ముఖ్యంగా చేగమ్మ సొసైటీ పరిధిలో రైతుల సమస్యలు తీర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు తర్వాత రైతుల రాస్తారో ఒక విషయం తెలుసుకున్న కూసుమంచి ఎస్ఐ నాగరాజు రాస్తారోకో వద్దకు వచ్చి రైతులతో మాట్లాడి సంబంధిత పై అధికారులతో రైతులతో మాట్లాడించి రాస్తారోకోని విరమింప చేశారు అనంతరం కూసుమంచి వ్యవసాయ శాఖ అధికారి రామడుగు వాణి ఎస్ఐ నాగరాజు, వారి వారి సిబ్బందితో కలిసి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతుల యొక్క అభిప్రాయాలను వారి సమస్యలను క్షుణ్ణంగా తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడించి వారికి వీడినంత తొందరలో న్యాయం చేసే విధంగా కృషి చేస్తామని హామీ ఇవ్వడంతో రైతులందరూ శాంతించారు.

# గుదిమళ్లలో కొనుగోలు కేంద్రం ప్రారంభం



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్:** ఖమ్మంరూరల్ మండలం ఏదులాపురం మున్సిపాలిటీపరిధిలోని గుదిమళ్లలో ఏదులాపురం సొసైటీ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఏర్పాటు చేశారు. దీనిని సొసైటీ అధ్యక్షులు జర్పుల లక్ష్మ ణ్ కొబ్బరికాయ కొట్టి, రిబ్బన్‌కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంఘం సెక్రటరీ మహమూద్ ఆలీ, ఏఈఓ ఆదర్శ్, సెంటర్ ఇంచార్జ్ చంద్రయ్య, రైతులు పేరం వెంకటేశ్వర్లు, పోతునూగు రామయ్య, పటేరు వెంకటయ్య, బొల్లినేని నాగయ్య, కరిపే రామయ్య, బానోత్ సీతారాములు పాల్గొన్నారు.

## పది ఫలితాల్లో సింగరేణి మండల విద్యార్థుల ప్రభంజనం



**ప్రజాపక్షం/కారేపల్లి:** పదో తరగతి ఫలితాల్లో సింగరేణి మండల విద్యార్థుల ప్రభంజనం సృష్టించారు. మండలంలోని పదవ తరగతి విద్యార్థులు మొత్తం 508కి 502 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మండల ఫస్ట్‌గా చాగంటి సాయి మన్వితకు 574 ప్రైవేట్ స్కూల్ జయదేవ్ మాదారం పాఠశాల సాధించారు. మండల సెకండ్ గా తెలంగాణ ఆదర్శ పాఠశాల కారేపల్లి పోలోజు యశ్వంత్ 559, మండల థర్డ్ ప్లేస్‌గా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కారేపల్లి చక్రధర్ నాయక్ 533 సాధించారు. మండలం పాస్ పర్సంటేజ్ 98.81గా ఉందని మండల విద్యాశాఖ అధికారి దుగ్గిరాల జయరాజ్ తెలిపారు. మండలంలో ప్రథమ స్థానం, ద్వితీయ, తృతీయ స్థానాలను సాధించిన విద్యార్థులను అభినందించారు. అదే విధంగా ప్రధానోపాధ్యాయులను ఉపాధ్యాయులను కూడా అభినందించారు.

## పది ఫలితాల్లో అరుణోదయ ప్రభంజనం



**ప్రజాపక్షం/మణుగూరు:** పట్టణంలోని అరుణోదయ విద్యాలయం ప్రభంజన సృష్టించింది. ఈ పాఠశాలలో విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనపరిచి అత్యధిక మార్కులు సాధించారు. అభిషంక503/600, రమా శర్వాణి555/600, దుర్గా 553/600,శాశ్వత551/600, రష్మి క 543/600, పూజ 520/600, శ్రావ్యశ్రీ 506/600, క్తాక 505/600, మనోజ్ కుమార్503/600 మార్కులు సాధించి పాఠశాల ఘనతను సాధించిదని కారస్పాడెంట్ మాదాసు అరవింద్ కుమార్ తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందించారు.

## పది ఫలితాల్లో సత్తా చాటిన కెజివిబి విద్యార్థినులు





**ప్రజాపక్షం/తిరుమలాయపాలెం :** నిరుపేద పిల్లలను సొంత పిల్లల చూసుకుంటూ వాళ్ల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్న కేజీవీబీ కళాశాల తిరుమలాయపాలెం మండల కేంద్రంలో నిరుపేద విద్యార్థినిలు వివిధ ప్రాంతాల నుంచి కేజీవీబీ పాఠశాలలో ఉంటూ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినీల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి వారి ఉత్తమ భవిష్యత్తుకు అధ్యాపక బృందం బాటలు వేస్తుంది. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల మార్చి నెలలో నిర్వహించిన 10 తరగతి వార్షిక పరీక్షల ఫలితాలు 30 బుధవారం విడుదల చేయగా కేజీవీబీ విద్యార్థినీలు ఉత్తమ ఫలితాలు సాధించారని కేజీవీబీ స్పెషల్ ఆఫీసర్ రామకుమారి తెలిపారు. కేజీవీబీలో మతం 45 మంది విద్యార్థులు 10వ తరగతి చదువుతుండగా 44 మంది ఉత్తీర్ణత సాధించాలని ఆమె తెలిపారు. ఈ సంవత్సరం ప్రభుత్వం విద్యార్థినీలకు పర్సంటేజ్ కాకుండా మార్కుల రూపంలో ఫలితాలు విడుదల చేయడంతో 600 మార్కులకు గాను బోడ అనుష 535 మార్కులు సాధించగా కే.సాత్విక 520, ఎం.ఉమాదేవి 58 మార్కులు సాధించారు. వీరిని పాఠశాల స్పెషల్ ఆఫీసర్ రమాకుమారి అధ్యాపక బృందం తోటి విద్యార్థులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## శ్రీ కోమల విద్యార్థులు ప్రభంజనం

**ప్రజాపక్షం/భద్రాచలం :** విడుదలైన పదో తరగతి ఫలితాల్లో శ్రీ కోమల స్కూల్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి నూరు శాతం ఉత్తీర్మతా శాతాన్ని నమోదు చేశారు. అత్యధికంగా టి రామ్ విశాల్ 600లకు గానూ 510 మార్కులు సాధించాడు. గత పదేళ్లుగా విద్యార్థులను తీర్చిదిద్దుతూ ఉత్తమ ఫలితాలు సాధిస్తూ ఉత్తమ విద్యను అందిస్తున్నట్లు కరస్పాండెంట్ పలివెల రవికుమార్ తెలిపారు. ఈ విజయంలో సహకరించిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపిన ఆయన విద్యార్థులను అభినందించారు.

## క్రాంతిలో నూరుశాతం ఫలితాలు

**ప్రజాపక్షం/భద్రాచలం :** పట్టణంలోని క్రాంతి విద్యాలయంలో నూటికి నూరు శాతం ఫలితాలు వచ్చాయి. పాఠశాలకు చెందిన ఎడెర్ 562 మార్కులు సాధించారు. మొత్తం 28 మంది పరీక్షలు రాయగా 100 శాతం ఉత్తీర్ణతో మొత్తం విద్యార్థులు నిలిచారు. ఉత్తమ ఫలితాలు రాబట్టేందుకు పాఠశాల యాజమాన్యం నిరంతరం కృషి చేస్తుందని, ఇందు కోసం ఉపాధ్యాయులుసైతం విద్యార్థుల్లో ఉన్న విషయ పరిజ్ఞానాన్ని తెలుసుకుంటూ ఉత్త మ బోధన చేస్తున్నారని చెప్పారు. విద్యార్థులను ఉత్తమ విద్యార్డులకు తీర్చిదిద్దేంకు క్రాంతి విద్యాలయం నిరంతరం పాటుపడుతుందన్నారు.

## గురుదేవ్ విద్యాలయంలో నూరుశాతం ఫలితాలు

**ప్రజాపక్షం/చర్ల :** మండల పరిధిలోని గురుదేవ్ విద్యాలయంలో 10వ తరగతి ఫలితాలు నూటికి నూరు శాతం ఫలితాలు పచ్చాయి. పరీక్షకు 53 మంది హాజరుకాగా మొత్తం విద్యార్థులు ప్రథమశ్రేణిలో పాస్ కావడం అరుదైన ఘనతగా చెప్పుకోవచ్చు. చిరంజీవి, చిన్న, దేవి, భవ్యశ్రీ 600ల మార్కులకు గానూ 557 మార్కులు, చిరంజీవి, కంచర్ల అమృత 541 మార్కులు, కరుకు చిరంజీవి, ఉదశ్రీ533 మార్కులు రాబట్టారు. 500కి పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 12 మంది, 400లకు పైగా మార్కులు సాధించిన వారు 390 మంది, 360కి పైగా మార్కులు సాధించిన వారు ఇద్దరు ఉన్నారు. ఇంతటి విజయాన్ని సాధించిన విద్యార్థులను, నిరంతరం తోడ్పాటు అందించిన తల్లిదండ్రులకు ప్రధానోపాధ్యాయులు, అకడమిక్ కో ఆర్డినేటర్ ఎం.వి సుబ్రహ్మణ్యం, జి శ్రీనివాస్, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయ బృంధం అభినందించారు.

**రాహుల్ విజ్ఞాన్ ...**

పది ఫలితాల్లోరాహుల్ విజ్ఞ్ విద్యార్థులు సత్తా చాటారు. 59 మంది పరీక్షలు రాయగా 59 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. మండలంలో అత్యధిక మార్కులు సాధించిన పాఠశాలకు నిలిచింది. లస్య లహరి 564 మార్కులతో మండలంలో ప్రథమ స్థానం సాధించింది. వెస్లీ 545, స్నేహ543 మార్కులు సాధించారు. 500లకు పైగా మార్కులు 25 మంది కైవసం చేసుకున్నారు.